# తిరిగొచ్చిన బాల్యం



కందుకూరి వెంకట మహాలక్ష్మి

నిజంగా తనిప్పుడు పని గట్టుకుని ఎందుకు వెళ్తున్నట్లు? నిజంగా తను రావాలని అభిమానంతో తన్నీ పెళ్ళికి పిల్చారా? లాంఛనంగా ఓ శుభలేఖ పోస్టు చేశాడు పెద తండ్రి కొడుకు తన కూతురి పెళ్ళంటూ! ఆ శుభలేఖ చూసి, పెళ్ళి రెండు రోజుల ముందు బేగ్‌లో బట్టలు సర్దుకుని, భర్తకి చెప్పి బయలుదేరింది కాత్యాయని.

'పెద తండ్రి మనుమరాలి పెళ్ళికెళ్తున్నా'నని భర్తతో చెప్పినప్పుడు ఆశ్చర్యపోతూ, ప్రశ్నార్థకంగా ముఖం పెట్టి ఓసారి కాత్యాయనిని చూసి, ఏ విధమైన ప్రతిస్పందన లేకపోవడంతో అక్కడి నుంచి వెళ్ళిపోయాడు ఏమీ మాట్లాడకుండా. కారణం పెద తండ్రి కొడుక్కి కాత్యాయనికీ రాకపోకలుగానీ, కనీసం ఉత్తర ప్రత్యుత్తరాలు గానీ ఎప్పుడూ లేవు. వాళ్ళింట్లో యిది మొదటి శుభకార్యం కూడా కాదు. అనేక శుభకార్యాలయ్యాయి. ఆ శుభలేఖలు చదివి పక్కకి పడేసే కాత్యాయని ఈ రోజు శుభలేఖ చూసి పెళ్ళికి బయలుదేరడం ఆశ్చర్యంగానే వుంది. కానీ అడిగే ధైర్యం తనకి లేదు. కారణం వారి మధ్య వున్న బంధం భార్యాభర్తలైనప్పటికీ అనుబంధం మాత్రం అంతంత మాత్రమనే చెప్పాలి.

పెళ్ళైన దగ్గర నుంచీ ఈ దంపతుల మధ్య సాగే బంధం రోజు రోజుకీ దిగజారిపోయిందనే చెప్పాలి. అది అటు నుంచి ఎవరి వల్లనైతేనేమి భార్యాభర్తల మధ్య వుండవలసిన అనురాగంగానీ, ఆత్మీయతగానీ లేవు. మొదట్లో వుండే కాస్త అనురాగానికి చిహ్నంగా ఇద్దరు పిల్లలు పుట్టారు. బిడ్డల్ని కన్నందుకు శిక్షగా వారి మంచి, చెడ్డలు, చదువు సంధ్యలు అన్నీ తనే చూస్కోవలసి వచ్చింది. కొడుకులిద్దరూ పి.జిలనిపించుకుని చెరో వూళ్ళో ఉద్యోగాల్లో చేరారు. వాళ్ళు ఉద్యోగాల్లో చేరిన కొన్నాళ్ళకి పెళ్ళిళ్ళు చేశాం అనిపించుకున్నాకే ఒంటరితనం తన్ని పిశాచంలా పీక్కు తింటున్నట్లుంది. భర్త యింక మారడింతే-తను వంటలక్కలా ఇంత వండి పడేస్తూ, ఆ ఇంటికి చాకిరీ చేస్తుంటే దానికి బదులుగా ఇంత తిండి పెడుతున్నాడు.

ఎన్నేళ్ళుగానో పడున్న ఈ కూపం నుంచి బైట పడాలనీ, దాని కన్నా ముఖ్యంగా చిన్న నాటి స్మృతుల్ని తవ్వుకుని ఓసారి ఆ పాత జ్ఞాపకాలని మళ్ళీ నెమరేసుకుందామనీ బయలుదేరుతోంది కాత్యాయని.

రైల్లో కూర్చున్న కాత్యాయని మనసు ముప్ఫై ఏళ్ళ వెనక్కి పోయింది. తల్లిదండ్రులకి తాము ముగ్గురాడ పిల్లలు. పెళ్ళిళ్ళయి ముగ్గురూ మూడు మూలలకి వెళ్ళిపోయాం. వేసవి సెలవులు రాగానే ఆ సాయంకాలమే బయలుదేరి పుట్టింటికి ముగ్గురూ చేరేవారు. ముగ్గురికీ ఇద్దరేసి పిల్లలు. తను మధ్యది. ఇద్దరబ్బాయిలు. అక్క నాకంటే మూడేళ్ళు పెద్దది. దానికిద్దరాడ పిల్లలు. చెల్లాయికి మాత్రం ఓ అమ్మాయి, అబ్బాయి.

పిల్లలొచ్చారు శలవులకంటూ తల్లీ, తండ్రి చేసే హడావిడి అంతా యింతా కాదు. వంట మనిషిని పెట్టి ఎన్నో రకాల వంటలు చేయించేది తల్లి. పొలాల మీంచి కొబ్బరి బోండాలు, మామిడి పళ్ళు, జామ పళ్ళ వంటి పళ్ళు తెప్పించేవాడు తండ్రి. శలవలన్నాళ్ళూ పొలాలమ్మట, తోటలమ్మట ఇల్లు మరచి అక్క చెల్లెళ్ళు ముగ్గురూ చిన్న పిల్లలమై తిరిగేసేవాళ్ళం. ఇక పిల్లలారుగుర్నీ తండ్రి వెంటేసుకుని ఆడిస్తూ, పాడిస్తూ వాళ్ళ మధ్య ఆయనా ఓ చిన్న పిల్లవాడైపోయేవారు.

శలవులన్ని రోజులూ హాయిగా గడిపి రేపు

ఇంక స్కూళ్ళు తెరుస్తారనగా వచ్చేవాళ్ళం.


అమ్మిచ్చిన స్వీట్లూ, హాట్లూ డబ్బాల్లో సర్దుకుని ఓ వారం రోజులకి మళ్ళీ పాత రొటీన్ లోకి పడేవాళ్ళం.

ప్రతి ఏడాది అమ్మ, నాన్నల దగ్గరకి వెళ్ళడం, రావడం. మళ్ళీ శలవుల కోసం ఎదురు చూడడం, మధ్య కాలంలో పాత జ్ఞాపకాలని నెమరువేసుకోవడం, మళ్ళీ సంసారంలోని చిరాకుల్నీ, చింతల్నీ భరిస్తూ భారంగా సంసార సాగరాన్ని ఈదుకోవడం పరిపాటయిపోయింది.

కాలం ఒకేలాగుంటే కథలే వుండవన్నాడో మహనీయుడు. ఎవరి మంచి చెడ్డల్నీ పట్టించుకోకుండా, ఒక్క క్షణం వెనక్కి తిరిగి చూడకుండా పోగలిగే శక్తి ఒక్క కాలానికే వుంది.


నాన్న పోయారు. ఆ లోటు కనపడనీయకుండా అమ్మ మా అందర్నీ శలవులకి తన దగ్గరకి రప్పించుకుని, తనే నాన్న కూడా అయి పిల్లలకీ, మాకూ అన్నీ చేసి పెట్టేది.

మరి కొన్నేళ్ళకి అమ్మ కూడా పోయింది. ఇంక దూరాన వున్న మేమంతా ఆ వూరితో మనకింకేం పనుందంటూ, అక్కడి పొలాలు, ఇల్లు అమ్మేసుకుని ఎవరి వాటాలు వాళ్ళు తీసుకుని వచ్చేశాం. అప్పుడప్పుడు అక్క చెల్లెళ్ళం రాసుకునే వుత్తరాలు తప్ప ఇది వరకటి రాకపోకలు లేవు. ఈ ఆరుగురి మనవల పెళ్ళిళ్ళకీ ఒకరిళ్ళకి ఒకరం రావడం తప్ప, ఇది వరకులా ఏడాదికోసారి కలవడం అన్నది మాయమయిపోయింది.



## మల్లెపూవు పై ఆశ

ఒక చిత్రం హిట్ అయితే మరొకటి ఫ్లాప్ ఇలా హిట్, ఫ్లాప్‌ల మధ్య తరుణ్ కెరీర్ ఊగిసలాడుతోంది. వరుస విజయాలను చవిచూడాలనే కోరిక ప్రతి హీరోకి ఉంటుంది. అది సహజం కూడా. అయితే తరుణ్‌కి ఈ కోరిక తీరడం లేదు. కారణం ఏమైనప్పటికీ అతని చిత్రాలు వరుస విజయాలను సాధించడం లేదు. ప్రస్తుతం తరుణ్ కృష్ణవంశీ దర్శకత్వంలో 'మల్లెపూవు' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రంపై తరుణ్ ఎన్నో ఆశలు పెట్టుకొని భారీ హిట్ కోసం ఆశగా ఎదురుచూస్తున్నాడు.



వయసులు పెరుగుతున్నాయి. ఎవరి సంసారాల్లో వాళ్ళు కూరుకుపోతున్నారు. అందరికీ అల్లుళ్ళూ, కోడళ్ళూ వచ్చారు. భర్తలూ, అల్లుళ్ళూ, కోడళ్ళ మధ్య నలిగి పోతున్న మాకు ఎవరి గురించీ ఆలోచించే తీరికే వుండేది కాదు.

అక్కచెల్లెళ్ళ మధ్యే నాన్న అమ్మ పోయాక బంధాలు కాస్త దూరమయిపోతే ఇక పెద తండ్రి, పినతండ్రి పిల్లల విషయం ఏం అనుకోవాలి? ఏదో శుభకార్యానికో కార్డు పోస్టు చేస్తారంతే! మా యిళ్ళల్లో ఏ శుభకార్యానికీ రాని ఈ పెద తండ్రి కొడుకు కూతురి పెళ్ళికెళ్తోంది. ఎందుకు?

తను పెరిగిన వూరు చూడాలని, తాము తిరిగిన ఇల్లెలాగుందో చూడాలనీ. తమ వూరు ఎంత మారిపోయిందో చూడాలని. ఇలా తల్చుకుంటూ వుంటే ఎన్నేళ్ళుగానో ఎండిపోయిన హృదయం నుంచి తియ్యటి నీరు వూరిపోతుంటే ఆనందం హృదయాన్ని తడిపేస్తుంటే అవి బాష్పాలై మూసుకున్న కళ్ళంట జలజలా రాలిపోతుంటే తన్మయత్వంతో రైలు కూతకి తాళం వేస్తున్నట్లు మనసు పరవశించి పోసాగింది.

## నాగార్జునకు మరో సంతోషం

'సంతోషం' చిత్రం నాగార్జునకు మంచి బ్రేక్‌ను ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ చిత్రంతో మొదలైన నాగార్జున హిట్ల పరంపర నేటి 'మన్మథుడు' వరకూ కొనసాగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన యువసామ్రాట్ నాగార్జున చిత్రం 'మన్మథుడు' సూపర్ హిట్ అవడంతో నాగార్జునకు మళ్ళీ మరో హిట్ దక్కింది. హీరోగా నాగార్జునకు ఇది మరో సంతోషాన్ని మిగిల్చింది. సొంత బ్యానర్‌పై మరోసారి తన సత్తాను నాగార్జున నిరూపించుకున్నారు.

తను పెళ్ళికి బయలుదేరబోయే ముందు అక్కా, చెల్లాయికీ కూడా చెరో ఉత్తరం రాసిపడేసింది. పెళ్ళికి మీరూ తప్పక రండి. అమ్మా, నాన్న లేని మన వూరికెళ్ళి మనందరం కలుసుకుని పాత జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుందాం అంటూ.

అనుకున్నట్లుగానే ముగ్గురక్కచెల్లెళ్ళూ పెళ్ళికెళ్ళారు. వీళ్ళని చూసి పెద తండ్రి కొడుకూ, భార్య చాలా ఆనందపడిపోయారు. పెళ్ళిలో పాత బంధువుల్ని చాలామందిని కలిశారు. పెళ్ళి మూడు రోజులూ సరదాగా గడిచిపోయాయి.

పెళ్ళి కూతురు అత్తవారింటికి వెళ్ళిపోయాక ముగ్గురక్కచెల్లెళ్ళూ ప్రక్కనే వున్న వాళ్ళ వూరికి బయలుదేరారు. ఊరు గుర్తు పట్టలేనంతగా మారిపోయింది. వీళ్ళు తిరిగిన తోటలన్నీ కొట్టేసి ఇళ్ళు కట్టేసుకున్నారు. తాామున్నప్పుడు రెండే సినిమా హాళ్ళుండేవి. ఇప్పుడు డజనుకి పైగానే వున్నాయి. ఊరంతా తిరిగి తమ తండ్రి కట్టుకున్న యింటికి, తామంతా ప్రతి ఏడాదీ కలిసి సరదాగా గడిపిన ఇంటికి వెళ్ళారు. ఏదో చిన్న చిన్న మార్పులు తప్ప ఏమీ పెద్దగా మారలేదాయిల్లు.

'నువ్వు ముందు లోపలికెళ్ళంటే నువ్వు వెళ్ళవే!' అంటూ ముగ్గురూ వాదులాడుకుని

**(64వ పేజీ చూడండి)**

ఆఖరికి కాత్యాయనే ముందుగా ఆ ఇంటి తలుపు తట్టింది. ఆ యింటిలో వున్న డెబ్భై ఏళ్ళు దాటిన ముత్తైదువ తలుపు తీసి వీరి ముగ్గుర్నీ ప్రశ్నార్థకంగా చూసింది. కాత్యాయని ఆమెని పలకరించి, నవ్వింది.

ఆమె ముగ్గుర్నీ లోపలికి రమ్మని ఆహ్వానించి చాప పరిచింది. ముగ్గురూ కూర్చుంటూ ఇంటి నాలుగు వైపులకీ చూడసాగారు. ఆ ఇంటి ఇల్లాలికి వీరి వైఖరేం అర్థంగాక వీరినే చూడసాగింది. కూర్చున్న కాసేపటికి కాత్యాయనే ఆమెని చూస్తూ "పిన్నిగారూ! ఈ ఇల్లు మా నాన్నగారు కట్టుకున్నది. ఆయన పోయాక దూరాన వున్న మా అక్క చెల్లెళ్ళం ముగ్గురం ఇల్లమ్మేశాం. ఎవరికీ కావాలనిపించలేదప్పుడు. ఇప్పుడు మా అన్న కూతురి పెళ్ళికొచ్చి, ఓసారి మేం పెరిగి, తిరిగిన వూరు చూసుకుందామని వచ్చాం. అలాగే మేం ప్రతి ఏడాదీ వచ్చి మా తల్లిదండ్రుల దగ్గరున్న యింటిని కూడా చూసి వెళ్దామని చొరవ చేసి లోపలికొచ్చాం పిన్నిగారూ!" అంటూ చెప్పిన మాటలకి పిన్నిగారు ఎంతో ఆనందపడి వాళ్ళ ముగ్గురికీ ఇల్లంతా తిప్పి చూపించింది.

దొడ్లో సపోటాలు విరగ కాసి వున్నాయి. కొబ్బరి బోండాలు గుత్తులు, గుత్తులుగా వేలాడుతున్నాయి. అలాగే జామ, సీతాఫలాలు అన్నీ చూస్తుంటే తల్లిదండ్రులతో గడిపిన రోజులన్నీ కళ్ళ చుట్టూ తిరగసాగాయి. ఈ మొక్కలన్నీ తల్లీ తండ్రి వేసి పెంచారు. పిన్నిగారి అనుమతితో తోటంతా తిరిగి జామ, సపోటాలు కోసుకుని తిన్నారు. ఏదో తృప్తి ఏమిటో ఆనందం. తల్లి తండ్రి ఇంకా ఆ ఇంట్లో వున్నట్లే అనిపించిందప్పుడు వారికి. కాస్సేపు కూర్చున్నాక 'ఇంక వెళ్ళొస్తాం పిన్నిగారూ!' అన్న ఆ ముగ్గురితో భోంచేసి వెళ్ళండమ్మా! పై వూరి నుంచి వచ్చారు' అంటూ ఎంతో ఆప్యాయతతో అన్న ఆ ఇల్లాలి మాటల్ని తోసి పుచ్చలేక మరి కాస్సేపు కూర్చుని కడుపు నిండా భోంచేసారా ముగ్గురూ.

"ఇంక వెళ్ళొస్తాం పిన్నిగారూ! మా అమ్మ పోయాక మళ్ళీ ఇన్నాళ్ళకి ఈ ఇంట్లోనే మా అమ్మలా మీరు మాకు కడుపు నిండా భోజనం పెట్టారు" అంటూ ఆ ముగ్గురూ ఆమె చేతుల్ని పట్టుకున్నారు అశ్రునయనాలతో.

ఆ ఇంటి ఇల్లాలు ఆ ముగ్గురికీ జాకెట్

## తిరిగొచ్చిన బాల్యం

(61వ పేజీ తరువాయి)

బట్టలూ, కొబ్బరి బోండాలు, పసుపు కుంకుమలతో ఇవ్వగానే వద్దనకుండా అందుకుని ఆమె పాదాలకి నమస్కరించారా ముగ్గురూ!

ఇంతలో లోపలికొచ్చారొక పెద్దాయన ఇంటి తలుపులు తోసుకుంటూ. వీరి ముగ్గురి గురించీ చెప్పిందాయనకి ఆ యింటి ఇల్లాలు. ఆయనా ఎంతో ఆప్యాయతతో పలకరించి కాస్సేపు కబుర్లు చెప్పారు కాత్యాయనీ, అక్క చెల్లెళ్ళతో. వీళ్ళు ఆయనతో మాట్లాడిందంతా తల్లిదండ్రులు ఆ ఇల్లు ఎంత కష్టపడి కట్టించిందీ, ఎలా, ఎక్కడెక్కడి నుంచి మొక్కల్ని తెచ్చి నాటి పెంచిందీ వగైరాలే!

అంతా అయ్యాక, వారి కబుర్లన్నీ విన్న ఆ ఇంటి యజమాని అన్నారాముగ్గురితో- "అమ్మాయిలూ! నా కొడుకు వచ్చే నెల్లో విదేశాల నుంచి వచ్చేస్తున్నాడు. మమ్మల్ని వాడి దగ్గరకి తీసుకెళ్ళిపోతాడుట. ఈ ఇల్లు అమ్మేసి వాడి దగ్గరకెళ్ళిపోవాలని అనుకుంటున్నాము.' అప్పుడే బేరం పెట్టాము కూడాను. మీలో ఎవరన్నా కావాలంటే చవగ్గా ఇచ్చేస్తానమ్మా! ఆలోచించుకుని తెలియజెయ్యండి. మీకు ఈ ఇంటి మీదున్న అభిమానం, ప్రేమానురాగాలు చూస్తుంటే ఈ ఇల్లు మీకు మీ తల్లిదండ్రుల్ని గుర్తుకు తెస్తున్నట్లుందమ్మలూ!" అంటూ ఆడిన మాటలకి ముగ్గురూ అచేతనులై వుండిపోయారు.

తండ్రీ, తల్లీ పోయాక ఇటువైపులకే తామెవ్వరూ రాలేదు. తమకీ వూరితో బంధాలు తెగిపోయాయి. ఇన్నేళ్ళుగా మా మనసుల్నిండా సాలెగూళ్ళల్లా అల్లుకున్న వలయాల నుంచి బైటకి రావాలని ఈ పెళ్ళికీ, అక్కడి నుంచి తాము పుట్టి పెరిగిన టౌనుకీ వచ్చారు. అంతే కాని ఇక్కడ మళ్ళీ నివాసం ఏర్పరచుకోవాలని కాదు. వున్న వూళ్ళల్లో ముగ్గురూ తలో ఫ్లాటూ కొనుక్కున్నారు. మరిప్పుడు ఈ పెద్దాయన చెప్పిన మాటలు తమని మళ్ళీ ముప్పై ఏళ్ళకి పైగా వెనక్కి తీసుకుపోయాయేంటి? అన్న ఆలోచన ఒక్కసారిగా వచ్చి బుర్రని తొలచసాగిందా ముగ్గురిలో. దాంతో ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

ముగ్గురి మనసుల్లో ఒకేసారి వచ్చిన ఆలోచనలు- ఆనాడు భుజాల నిండా బాధ్యతలూ, బరువులూ వుండి ఆస్తి అంతా అమ్మేశారు. ఇప్పుడు బరువూ, బాధ్యతలూ తీరిపోయాయి. వయసు ముదురుతోంది. మనం ముగ్గురం ఈ ఇల్లు తీసుకుని ఏడాదికో పది రోజులన్నా కలిసి అమ్మా, నాన్నలు కట్టించుకున్న ఇంట్లో వుండి, వాళ్ళు పెంచిన తోటలో పళ్ళు తింటూ విచారాలకీ, చికాకులకీ దూరంగా, ఆనందంగా వుందాం అని ముగ్గురూ అనుకున్నారు.

అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ముగ్గురక్క చెల్లెళ్ళూ కాస్త బయానా ఆయనకిచ్చి, ఓ కాగితం రాయించుకుని ఆనందంతో కాదు, ఎంతో ఆనందంతో చిన్న పిల్లలై తిరుగు ముఖం పట్టారా ముగ్గురూ!! ❋

### 20 ఏళ్ళ తరువాత...!

*మస్త్ గర్ల్ రవీనా టాండన్ 'ఇరవై ఏళ్ళ తరువాత హేమమాలిని, రేఖాలాగా అందంగా ఉంటే తప్పక సినిమాల్లో నటిస్తాను' అంటోంది. అయితే ఈలోపు పెళ్ళి చేసుకొని ఎంచక్కా పిల్లల్ని కని తనకంటూ ఒక ఫ్యామిలీ లైఫ్‌ను ఏర్పరుచుకోవాలని ఆశగా ఉందట రవీనాకు. ఆ పనేదో త్వరగా చేస్తే మంచిదే కదా!*

